بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 15. 01. 2021 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాలు హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి విశిష్టతల ప్రస్తావన.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15. 01. 2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినషైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్హు గారి ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు కూడ వారి ప్రస్తావనయే కొనసాగును. వారిని గూర్చి నేను సేకరించిన అంశాలు బహుశా నేటితో పూర్తిగా ముగిసి పోనున్నాయి. ఇన్షా అల్లాహ్.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఇలా తెలిపారు: "మీరు నన్ను ప్రేమిస్తున్నారా?" అని హజ్రత్ హసన్ రజి హజ్రత్ అలీ రజిను ఒకసారి ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అలీ రజి అవును అని సమాధానం ఇచ్చారు. అందుకు మరల వారు రజి మీరు దేవున్ని కూడ ప్రేమిస్తున్నారా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అలీ రజి అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ హసన్ " అలాగైనచో మీరు అన్యారాధనకు పాల్పడుచున్నారనే కదా! అర్థం" అని ప్రశ్నించారు. అన్యారాధన అనగా దేవుని ప్రేమలో ఇతరులను మమేకం చేయడం అని అర్థం. అందుకు హజ్రత్ అలీ రజి హసన్ నేను అన్యారాధనకు పాల్పడడం లేదు. నేను నిస్సందేహముగా నిన్ను ప్రేమిస్తున్నాను. కాని ఎప్పుడైతే నీ ప్రేమ దేవుని ప్రేమకు పోటి నిలచినచో నేను వెంటనే దానిని వదిలి వేయుదును అని సమాధానం ఇచ్చారు.

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ హజ్రత్ అలీని గూర్చి ఒకచోట ఈ విధముగా తెల్పినారు: హజ్రత్ అలీకి ఏదైన కష్టం వచ్చినచో వెంటనే వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేసేవారు:

ఓ కాఫ్ హా యా అయిన్ స్వాద్! నన్ను క్షమించుము. ఉమ్మే హాదికి చెందిన ఒక కథనము ప్రకారం ఆ అక్షరమాల యొక్క అర్థమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా అనగా కాఫ్ అనే అక్షరం కాఫి, హా అనే అక్షరం హాదికి, అమిన్ అనే అక్షరం ఆలిమ్‌కు లేదా అలీమ్‌కు స్వాద్ అనే అక్షరం సాదిఖ్‌కు ప్రతిరూపాలని తెలిపారు. అనగా వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నీవు నాకు చాలును, నీవే నాకు మార్గదర్శనం చేయువాడవు, నీవే సర్వజ్ఞవుడవు, నీవే సత్యవంతుడవు, నీవే నిజాయితి పరుడవు. నీ ఉత్తమ లక్షణాలన్నింటిని ఉచ్చరిస్తున్నాను కావున నన్ను క్షమించుము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు మరల ఈ విధముగా తెలిపారు: విశ్లేషకులు హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్హుకు చెందిన ఒక ఘటనను సాధారణముగా పేర్కొన్నారు. ఒకసారి హజ్రత్ అలీ తన సేవకుడిని పిలిచారు. కాని అతడు అందుకు సమాధానం ఇవ్వలేదు, అందుకని వారు పదే పదే పిలిచారు అయినా కూడ వారికి ఎలాంటి సమాధానం రాలేదు. అనుకోకుండా కొద్ది సమయం తరువాత ఆ యువకుడు హజ్రత్ అలీ ముందుకు వచ్చెను. అందుకు నీకు ఏమైంది?, నేను నిన్ను పదే పదే పలిచినా కూడ నీవు ఎలాంటి సమాధానం ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. అందుకు అతడు " నీ సున్నితత్వం నాకు తెలుసు, నీవు త్వరగా నన్ను శిక్షించవు అనే నమ్మకం నాకు గలదు. అందుకే నేను నీ పిలుపుకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు" అని బదులిచ్చాడు. హజ్రత్ అలీకి ఆ యువకుడి సమాధానం నచ్చింది. ఫలితముగా వారు ఆ సేవకుడికి స్వతంత్రాన్ని కల్పించారు. ఒకవేళ ఏ ప్రపంచీకుడైనచో నీవు నా సున్నితత్వానికి ఈ విధముగా వాడుకుంటావా? అని బహుశా అతనిని శిక్షించేవాడు. కాని హజ్రత్ అలీ రజి మాత్రం ఆ సేవకునికి బహుమానంను అనుగ్రహించాడు.

మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక అనుచరుడు భోజనానికి ఆహ్వానించాడు. హుజూర్ (స)తో పాటు మరి కొంత మంది అనుచరులను కూడ ఆ అనుచరుడు భోజనానికి ఆహ్వానించాడు. వారిలో హజ్రత్ అలీ రజి కూడ కరు. ఆ అనుచరులలో అందరి కంటే పిన్నవయస్కులు హజ్రత్ అలీ రజి గారే. అందుకే కొందరు అనుచరులు హాస్యముగా ఖర్జూర ఫలమును తిని వాటి గింజలను చాటుగా హజ్రత్ అలీ ముందు వేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇతర అనుచరుల వలే వేస్తున్నారు. హజ్రత్ అలీ నవయువకులు కావున భోజనంపైనే శ్రద్ధ ఉంచారు, కాని వారి చుట్టు ప్రక్కల ఏమి జరుగుతుందో గమనించలేదు. ఫలితముగా గింజల కుప్ప వారి ముందు పడి ఉన్నది. ఆపై అనుచరులు హాస్యముగా హజ్రత్ అలీతో అన్ని ఖర్జూర ఫలములను నీవు ఒక్కడివే తిన్నావా? నీ ముందు ఎన్ని కుప్పలు ఉన్నాయో చూడుము అని ఆట పట్టించారు. హజ్రత్ అలీ స్వభావంలో తొందరపాటు ఉండేది కాదు. ఒకవేళ తొందరపాటు ఉన్నచో వారు అనుచరులతో గొడవపడేవారు, నాపై ఆరోపణలు చేస్తున్నారా?, నాకు తలవంపులు తెస్తున్నారా? అని తగాద పడేవారు. అనుచరులు ఆట పట్టిస్తున్నారనే విషయాన్ని హజ్రత్ అలీ అర్థం చేసుకున్నారు. ఆపై తాను కూడ హాస్యస్పదముగానే సమాధానం ఇవ్వాలని ఆలోచించుకున్నారు. కావున వారు అనుచరులతో ఆం నేను ఖర్జూర ఫలములనే తిన్నానను అందుకే నా ముందు వాటి గింజల కుప్పలు ఉన్నాయి, కావున నేను కేవలం ఖర్జూర ఫలములనే తిన్నాను అని సాక్ష్యం. కాని మీరందరు ఖర్జూర ఫలములను గింజలతో సహా తిన్నారు కదా! అందుకే మీ ముందు గింజలు కనిపించడం లేవు అని సమాధానం ఇచ్చారు. అలా అనుచరుల హాస్యస్పదము వారిపైనే తిరగబడింది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఏ విషయంలోనైన సలహా తీసుకోదలచినచో ముందు ధానము చేయవలెయునని పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశం గలదు. కావున హజ్రత్ అలీ ఈ క్రమంలో ఈ విధముగా తెలియజేశారు. ఈ ఆదేశం అవతరించనంత వరకు నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఏ విషయంలో కూడ సలహా తీసుకోలేదు. కాని ఈ ఆదేశం అవతరించిన తరువాత నేను హుజూర్ (స) సన్నిధికి చేరుకొని కొంత నగదును సద్కాగా చెల్లించి నేను మీతో ఫలాన విషయంలో సలహాతీసుకోవాలను కుంటున్నాను అని విన్నవించుకున్నాను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కకు వెళ్ళి హజ్రత్ అలీ రజితో ముచ్చటించారు. అప్పుడు కొందరు అనుచరులు “నీవు ఏ విషయంలో సలహాలు తీసుకున్నావు ” అని హజ్రత్ అలీని అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ అలీ వారితో ‘‘ నేను ఏదేని ప్రత్యేక అంశంలో సలహాలు తీసుకోలేదు. కేవలం పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ ఆదేశం పాటించాలనే ఉద్దేశంతోనే అలా చేశాను” అని సమాధానం ఇచ్చారు.

ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఉమ్మే సల్మా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను అని ప్రమాణం చేస్తున్నాను: ఎవరైతే అలీని ప్రేమిస్తారో వారు నన్ను కూడ ప్రేమించిన వారు అవుతారు. ఎవరైతే నన్ను ప్రేమిస్తారో వారు అల్లాహ్‌ను కూడ ప్రేమించిన వారు అవుతారు. ఎవరైతే అలీ పట్ల కపటమును ప్రదర్శిస్తారో వారు నా పట్ల కూడ కపటమును ప్రదర్శించిన వారు అవుతారు, ఎవరైతే నా పట్ల కపటమును ప్రదర్శిస్తారో వారు అల్లాహ్ పట్ల కూడ కపటమును ప్రదర్శించిన వారు అవుతారు.

హజ్రత్ జర్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అలీ ఈ విధముగా తెలిపారు: దేవుని ప్రమాణం! అతడే గింజల నుండి మొలకలను మొలకెత్తించిన వాడు, ఆత్మను సృష్టించినవాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా విషయంలో “ కేవలం విశ్వాసులే నన్ను ప్రేమిస్తారు, దాంభికులే నా పట్ల కపటమును ప్రదర్శిస్తారు” తెలిపారు. హజ్రత్ అలీ మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి నన్ను పిలిచారు, ఆపై ఇలా అన్నారు: నీవు హజ్రత్ ఈసా అలైహిస్సలాంను పోలినవాడవు. వారి పట్ల యూదులు ఎంతగా ద్వేషాన్ని పెంచుకున్నారనగా చివరికి వారి తల్లిపై నిందలు వేశారు. క్రైస్తవులు వారి ప్రేమలో అనగా ఈసా అలైహిస్సలాం ప్రేమలో ఎంతగా లీనమైయ్యారనగా, చివరికి వారి స్థాయికి దక్కని స్థానాన్ని వారికి కల్పించారు. మరల హజ్రత్ అలీ ఈ విధముగా తెలిపారు: జాగ్రత్తా! నా విషయంలో ఈ రెండు లక్షణాలు ఉన్న వ్యక్తులు నాశనమైపోతారు. ఒకరు నా స్థాయికి మించిన స్థాయికి నన్ను చేర్చినప్పుడు, మరొకరు నా పట్ల కపటమును ప్రదర్శించువారు. అంతేగాకా నాపై ఉన్న ద్వేషం వలన నాపై ఆరోపణలు చేయువారు. హజ్రత్ అలీ మాలే ఫై అనగా శత్రువులతో యుద్ధం చేయకున్నను శత్రువులు భయంతో యుద్ధ మైదానంను వదిలి పారిపోయినప్పుడు లభించిన సంపద. ఈ సంపద విషయంలో హజ్రత్ అబూబకర్ విధానంను అనుసరించేవారు. వారి వద్దకు ఎప్పుడు సంపద వచ్చినను వారు పూర్తి సంపదను పంచి పెట్టేవారు. అందులో కొద్దిగా కూడ దాచిపెట్టేవారు కాదు. వారు గవర్నర్ పదవులను, అధికారాలను కేవలం న్యాయబద్ధులైన వారికి, న్యాసులుగా వ్యవహరించేవారికి మాత్రమే ఇచ్చేవారు.

మరల కథకుడు ఈ విధముగా తెలిపాడు: హజ్రత్ అలీ రజి తమ చేతిలో ఒక కొరడాను తీసుకొని బాజార్‌లో నడుస్తూ ప్రజలకు దైవ భీతిని అలవర్చుకోవాలని, నిజాయితితో వ్యవహరించాలని, క్రయ విక్రయాలు నమ్మకశక్యముగా

జరుపుకోవాలని, కొలతలు, తూకాలు సరైన ప్రామాణికముగా ఉండాలని ఆదేశిస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం డిసంబర్ 7, 1892లో ఒక స్వప్నమును చూశారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు: నేను హజ్రత్ అలీ కరం వజిహుల్లాహ్‌గా మారిపోయాను. అనగా స్వప్నంలో నేను అలీగా మారిపోయినట్లు అనిపించింది. ఆ క్షణంలో ఖవారిజకు చెందిన ఒక వర్గము నాకు వ్యతిరేకముగా, నా ఖిలాఫత్‌కు వ్యతిరేకముగా ప్రతిఘటిస్తున్నారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ నాకు తోడుగా ఉన్నట్లు చూశాను. ఎంతో ప్రేమతో, కరుణతో " యా అలీ దఅహుం వ అన్సార హుం వ జిరాఅతహుం అనగా ఓ అలీ! వారి సహాయకులకు, వారి పంట పొలాలకు దూరంగా ఉండుము, వారిని వదిలి వేయుము, వారి నుండి ముఖము త్రిప్పుకొనుము అని" నాకు తెలిపారు.

అమీరే ముఆవియా ఒకసారి జిరార్ సౌదాయితో నీవు నాకు హజ్రత్ అలీ విశిష్టతలను గూర్చి తెల్పుము అని అడిగారు. అందుకు వారు ఓ అమీరుల్ మోమినీన్ ! ఈ విషయంలో మీరు నన్ను వదిలివేయండి అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు అమీరే ముఆవియా లేదు లేదు, నీవు తప్పకుండా చెప్పాలి అని ఒత్తిడి చేశాడు. అందుకు జిరార్ అలాగైనతో సరే వినండి అని వారి విశిష్టతలను గూర్చి తెలుపడం ప్రారంభించారు: దేవుని ప్రమాణం! అలీ ఎంతో ధైర్యవంతులు, బలిష్టులు, ఆమోదయోగ్యమైన వాక్కును పలికేవారు, న్యాయబద్ధముగా తీర్మాణం చేసేవారు, వారు విజ్ఞాన, వివేకంలో ప్రవహించు చెలిమ వంటివారు, వారి మాటలలో వివేకం కనిపిస్తుంది, వారు ప్రపంచం మరియు దాని అందచందాల పట్ల అయిష్టతను వ్యక్తబర్చువారు, రాత్రివేళలో ఒంటరి తనాన్ని ఇష్టపడేవారు, వారు చాలా ఎక్కువగా ఏడ్చేవారు, చాలా ఆలోచనలు చేసే స్వభావం గలవారు, వారు చాలా తక్కువ వస్త్రాలను ఉపయోగించేవారు, సాధారణ భోజనాన్ని ఇష్టపడేవారు, వారు మా మధ్యలో మా వలే ఒక సాధారణ వ్యక్తిగా జీవించేవారు, మేము ప్రశ్నించినచో సమాధానాలు ఇచ్చేవారు, ఏదేని విషయంనుగూర్చి అడిగినచో దానిని గూర్చి తెలిపేవారు. దేవుని ప్రమాణం! మాతో వారికి, వారితో మాకు సమీప బంధుత్వం అనుబంధం ఉన్నప్పటికి వారి పట్ల మాకు ఉన్నటు వంటి అభిమానం వలన మేము తక్కువగా మాట్లాడేవారము, వారు ధార్మిక పండితులను గౌరవించేవారు, నిరాశ్రేయులను అక్కున చేర్చుకునేవారు, ఏ బలవంతుడు కూడ తనకు అనుకూలముగా తప్పుడు తీర్పును ఇప్పించుకొనుటకు సహసించేవాడు కాదు, ఏ బలహీనుడు కూడ వారి న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన తీర్పు పట్ల నిరాశ చెందేవారు కాదు. దేవుని ప్రమాణం! నేను కొన్ని సార్లు వారిని ఈ పరిస్థితులలో కూడ చూశాను. అనగా రాత్రి కాగానే నక్షత్రాలు కనుమరుగు అవుతున్న వేళ వారు పాటు కాటుకు గురైన వ్యక్తి తల్లడిల్లినట్లుగా తల్లడిల్లేవారు, ఎంతో బాధతప్త మనస్సుతో రోధించేవారు, ఆపై ఇలా అనేవారు. ఓ ప్రపంచమా! నీవు నన్ను వదిలి మరెవరినైన మోసం చేసుకో!, నీవు నాకు ఎందుకు తారసపడుతావు?, ఎందుకు నీవు నాకు అందముగా కనిపిస్తుంటావు?, నీవు నా నుండి కోరుకునేది ఏదియు ఎన్నడు జరుగదు, నేను నీకు మూడు సార్లు తలాఖ్‌లు ఇచ్చాను. ఇకపై ఎలాంటి మాట మార్చడాలు ఉండవు. ఎందుకనగా నీ వయస్సు చాలా తక్కువగా ఉన్నది, నీవు నిష్ప్రయోజకురాలివి. ఇవి జాతీయతతో కూడిన పదాలు. ప్రపంచాన్ని ఉద్దేశిస్తూ సంబోధిస్తున్నారు. ఎందుకనగా నీ వయస్సు తక్కువగా ఉన్నది. నీవు నిష్ప్రయోజకురాలివి. చద్ది అన్నం తక్కువగా ఉన్నది, ప్రయాణం దూరం ఎక్కువగా ఉన్నది. మార్గం కూడ భయంకరముగా ఉన్నది. ఇలా హజ్రత్ అలీ విశిష్టతలను విన్న తరువాత అమీరే ముఆవియా ఎక్కిళ్ళు పడుచున్నను ఏడ్చినాడు. ఆపై ఇలా అన్నారు. ఓ అబుల్ హసన్! అల్లాహ్ నిన్ను కరుణించుగాకా!, దేవుని ప్రమాణం! నీవు అలాగే ఉన్నావు. ఓ జిరార్! అలీ మరణించినప్పుడు నీకు ఏ విధమైన బాధ కల్గింది? అని అడిగాడు. అందుకు జిరార్ తన కన్న బిడ్డను ఒడిలోనే బలి ఇస్తున్నప్పుడు తల్లి పడే వేధన వలే నేను వేధనను అనుభవించాను అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు: హజ్రత్ అలీ సత్యాన్వేషకులకు నమ్మకస్థానం, దానకర్తలకు అసాధారణ ఉదాహరణ, దైవ దాసుల కొరకు దైవ నిదర్శం, వారు తమ కాలపు ప్రజలలో అందరి కన్న ఉత్తములు, వివిధ దేశాలను ప్రకాశింప జేయుటకు దైవతేజస్సు గలవారు.

హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు స్థాయి అంతస్థుల గురించి మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. వారు అనగా హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు నిష్కాపరులు, పవిత్రాత్ములు, దయామయుడైన అల్లాహ్ తఆలా ఆస్థానములో అత్యంత ప్రియులైన వారిలో ఒకరు. సమాజములో ఉత్తములు, తమ కాలములో నాయకులుగా వుండిరి. వారు విజయుడైన అల్లాహ్ పులి. కరుణామయుడైన అల్లాహ్ యవ్వన, దాత, పవిత్ర హృదయము కలిగిన వారు. తమకు పోటీగా ఒక సైన్యము వచ్చినను రణరంగములో తమ స్థానమును వీడని అరుదైన వీరులు వారు. వారు తమ జీవితమంతా ఇబ్బందులతో గడిపిరి. మానవుని పవిత్రతలో ఉన్నత శిఖరానికి చేరుకొనిరి.... దీనికి తోడు వారు మంచి తియ్యని, సాహిత్యముతో కూడిన వాక్చాతుర్యం కలిగి వుండిరి. వారి ప్రసంగము ప్రజల హృదయములలో నాటుకపోయేది. వారి మాటలతో ప్రజల అనుమానాలు తొలగిపోయేవి. నిదర్శన కాంతితో అతని ముఖము ప్రకాశించేది....... వారు నిరాశ్రయులు, బాధితులను చేరదీయమని సూచించేవారు, సంపాదన లేనివారికి, దుర్భర స్థితిలో ఉన్నవారికి అన్నం తినిపించమని

ప్రోత్సహించేవారు. వారు అల్లాహ్ ప్రీతిపాత్రులకు అర్హులైన వారిలో ఒకరు. వారు దైవజనులే కాకుండా దైవ గ్రంథపు విజ్ఞానాన్ని రంగరించుకొని సేవించిన వారి పూర్వీకులలో ఒకరు. పవిత్ర ఖుర్ఆన్ పరిజ్ఞానం కూడ వారికి బాగుగా తెలుసు. ఆ పరిజ్ఞానంలో ప్రగతి సాధించిన వారు. వారికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలు, అవగాహనలలో ఒక మహత్యపు జ్ఞానాన్ని అందించబడింది. నేను వారిలో మెలుకవ స్థితిలోనే చూశాను. అనగా మెలుకవ స్థితిలోనే హజ్రత్ అలీని కలిసారు......నేను వారిని అనగా హజ్రత్ అలీని మానవతత్వానికి అనుగుణముగా, మానవ జాతిలో పటిష్టముగా, సమభావన, సమన్యాయపు స్వభావం గలవారిగా , తేజస్సు గల వారిగా గుర్తించాను. వారు నాతో ఎంతో ప్రేమాగా, ఆప్యాయతతో కలిసారని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. .....అలా నాకు హజ్రత్ అలీ మరియు హజ్రత్ హుస్సైన్‌లతో ఒక తీయనైన అనుబంధము గలదు. ఈ అనుబంధాన్ని తూర్పుపడమరలకు ఆధిపతి అయినా అల్లాహ్ తాలాకు తప్ప మరెవరికి కూడ తెలియదు. నేను హజ్రత్ అలీని మరియు వారి ఇరువురు కుమారులను అమితముగా గౌరవిస్తుంటాను. వారిని ద్వేషించేవారిని నేను కూడ ద్వేషిస్తాను. అంతేగాని నేను బాహ్యశక్తి సామర్థ్యాలను ప్రదర్శించు వాడిని కాదు. అల్లాహ్ తాలా నాకు తెల్పిన విషయాలను వదిలి వేయడం నాకు సాధ్యం కాదు. అంతకు మించి నేను హద్దులు మీరిన వాడిని ఏ మాత్రం కాదు.

ఇప్పుడు నేనొక ప్రకటన కూడ చేయదలచితిని. నమాజుల తర్వాత నేను ఒక క్రొత్త టీ.వి.చానల్‌ను ప్రరంభిస్తాను. ఇది ఎమ్.టి.ఏ. ఘానా పేరున 24 గంటలు ప్రసారమగును. ఇది ఘానాలో డిజిటల్ ఫ్లాట్ ఫామ్ మీద 24 గంటలు ప్రసారాలు చేయు జాతీయ చానళ్ అగును. ఎమ్.టి.ఏ.ఘానా సాటిలైట్ డిష్ అవసరము లేకుండానే ఒక సాధారణ ఏరియల్ ద్వారా తిలకించబడును. నేను చెప్పినట్లు జుమా తర్వాత, నమాజుల తర్వాత దీనిని నేను ప్రారంభిస్తాను. ఇన్‌షాఅల్లాహ్.

నేడు నేను సూచించదలచిన రెండవ విషయము ఏమనగా పాకిస్తాన్, అల్ జజాయిర్‌లోని ఖైదీల కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి విడుదలకు తగిన ఏర్పాట్లు చేయుగాక! పాకిస్తాన్‌లోని ఇతర సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అక్కడ శాంతియుతంగా జీవితము గడుపుటకు అహ్మదీయులను అల్లాహ్ తఆలా కరుణించుగాక! అహ్మదియ్య సంస్థ వ్యతిరేకులకు అల్లాహ్ తఆలా తెలివి, తేటలు సమర్పించుగాక! లేనిచో వారితో అల్లాహ్ తఆలా ఎలా వ్యవహరించదలచెనో అలా త్వరగా వ్యవహరించుగాక!. వారి నుండి మాకు త్వరగా విముక్తి కల్పించుగాక! అహ్మదీయులమైన మనము ప్రత్యేకంగా పాకిస్తాన్‌లోని అహ్మదీయులు నేడు నవాఫిల్, దుఆలు, దానముల వైపు ప్రత్యేకంగా దృష్టి సారించండి. అల్లాహ్ తఆలా వారికి తన రక్షణ, శాంతిని ప్రసాదించుగాక!.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |